ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 05.01.2025 సమయం. 1.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉద్యోగాల భర్తీలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
2. తెలుగు భాష ప్రపంచంలోనే రెండవ ఉత్తమ భాషగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు.
3. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
4. హెచ్ఎంపివి వైరస్ పై ఆందోళన చెందవద్దని, జలుబు, ఫ్లూ లక్షణాలు ఉన్నవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు సూచించింది.

---------

**సిఎం అభయహస్తం**

ఉద్యోగాల భర్తీలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాద్ ప్రజాభవన్ లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సివిల్స్ మెయిన్స్ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూ కిఎంపికైన అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందచేశారు. గత ఏడాది కాలంలో 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని, ఇది దేశంలోనే రికార్డు అని ముఖ్యమంత్రి చెప్పారు. గత పదేళ్ళలో పేరుకుపోయిన ఖాళీలను భర్తీ చేస్తూ ఇప్పుడు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. మార్చి 31 లోపు గ్రూపు 1 నియామకాలు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

**.... సిఎం బైట్ .....**

డెస్క్

**వెంకయ్యనాయుడు**

మాతృభాషను మర్చిపోతే మాతృబంధం విడిపోయినట్లేనని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హైదరాబాద్ లో జరుగుతున్న ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో వెంకయ్యనాయుడు ఈరోజు ప్రసంగించారు. తెలుగు భాష ప్రపంచంలోనే రెండవ ఉత్తమ భాషగా నిలిచిందని ఆయన అన్నారు.

- డెస్క్

**రైతు భరోసా**

వ్యవసాయ యోగ్యమైన భూములు అన్నింటికీ రైతు భరోసా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారు ఆకాశవాణి తో మాట్లాడుతూ...

....BYTES ......

డెస్క్

కృష్ణా బేసిన్

కృష్ణా బేసిన్ పై సమగ్రంగా అధ్యయనం చేసేందుకు ఆదిత్యదాస్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నీటి లభ్యత, అవసరాలు, అదనంగా వినియోగించుకోవడానికి అవకాశాలు మొదలైన అంశాలపై 90 రోజుల్లో నివేదిక సమర్పించాలని కమిటీకి సూచించారు.

(DESK)

**సింగూరు**

సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండలం సింగూరు ప్రాజెక్టు కాలువలకు దివంగత నాయకుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోద రాజనర్సింహ తండ్రి శిలారపు రాజనర్సింహ పేరును రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. ఇప్పటికే మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషితో 158 కోట్ల రూపాయలతో

సింగూరు కాలువలకు సీసీ లైనింగ్ పనులకు టెండర్ ప్రక్రియ చేపట్టారు. సింగూరు రిజర్వాయర్ మధ్యలోని నాలుగు ఎకరాల గుట్టపై గల మైదాన ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని మంత్రి భావిస్తున్నారు.

(PTC-SR)

**కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం ను ప్రభుత్వం కార్పొరేషన్ గా అప్ గ్రేడ్ చేయడంపై జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మా ప్రతినిధి హరికృష్ణ అందిస్తున్న వివరాలు..

BYTE

(PTC-BKG)

**హెచ్ఎంపీవీ**

చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్- హెచ్ఎంపీవీ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. తెలంగాణలో ఈ తరహా కేసులు ఎక్కడా లేవని ప్రజారోగ్య సంచాలకుడు డాక్టర్ రవీందర్ నాయక్ స్పష్టం చేశారు. హెచ్ఎంపీవీ వైరస్ చలికాలంలో జలుబు, సాధారణ ఫ్లూ లక్షణాలు కలగజేస్తుందని దీనిపై భయాందోళనలు అనవసరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నామని చెప్పారు. జలుబు, ఫ్లూ లక్షణాలు కలిగి ఉన్న వారు తుమ్ములు, దగ్గు వచ్చినపుడు చేతి రుమాలు లేదా టిష్యూ పేపర్ను అడ్డుపెట్టుకోవాలని, చేతులను తరచూ సబ్బుతో శుభ్రం చేసుకోవాలని తెలిపారు. కరచాలనం చేయడం, జబ్బు చేసిన వారి దగ్గరకు వెళ్లడం, కళ్లు, ముక్కును తరచూ తాకడం, బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయడం, వైద్యులను సంప్రదించకుండా మందులు వాడడం లాంటివి చేయొద్దని రవీందర్ నాయక్ సూచించారు.

(DESK)

**పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఈరోజు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. 18 కోట్లతో హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ, అభివృద్ధికి శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బంది ఉన్నా రైతుల సంక్షేమానికి రైతు భరోసా కింద గతంలో ఉన్న 10 వేలను ఇప్పుడు 12 వేలకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుచాలన్నది ప్రజా ప్రభుత్వ ఆకాంక్ష అని ఆయన అన్నారు.

(PTC-SDP)

**ట్రాఫిక్**

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పలు జిల్లాలలో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ కిషన్ మాట్లాడుతూ, రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రయాణాల్లో జాగ్రత్తలు తీసుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని డిటిఓ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజమల్లు మాట్లాడుతూ, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు. కాగా, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వస్తేనే కలెక్టరేట్లోకి ప్రవేశం కల్పిస్తామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. హెల్మెట్ లేని ఏ ఒక్క వాహనాన్ని లోపలికి అనుమతించొద్దని సిబ్బందికి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

- మహబూబ్ నగర్ PTC, ఆసిఫాబాద్ PTC, నాగర్ కర్నూల్ జిల్లా PTC

**ఫిలిం సొసైటీ**

తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సహకారంతో కరీంనగర్ ఫిలిం సొసైటీ, లఘు చిత్రాల నిర్మాతల మండలి నిర్వహించిన రాష్ట్రస్థాయి లఘు చిత్రాల పోటీల బహుమతి ప్రదానోత్సవం కరీం నగర్ లో జరిగింది. తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డాక్టర్ జి.వెన్నెల విజేతలకు అవార్డులు, పారితోషికం అందజేశారు. తెలంగాణలో జరిగిన యదార్థ చరిత్రను ప్రజలకు సూచించే చిత్రాలను నిర్మించాలని ఆమె సూచించారు.

(PTC-KNR)

**చెక్ పోస్టులు**

కవ్వాల్ పులుల సంరక్షణ కేంద్రంలోని మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలో ఉన్న చెక్ పోస్ట్ లను  రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు మూసి ఉంచి భారీ వాహనాల రాకపోకలను నిలిపి వేస్తున్నట్టు జన్నారం రేంజ్  అటవీ శాఖ ఇంచార్జ్ సుష్మారావు తెలిపారు. రాత్రివేళ అడవి జంతువులు రహదారులు దాటుతున్నందున్న  ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

(PTC-MCRL)

**కాంగ్రెస్**

స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు మార్చి నెలాఖరులో ఖాళీ కానున్న ఆదిలాబాద్-నిజామాబాద్-కరీంనగర్-మెదక్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానానికి జరిగే ఎన్నికకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ రేపటి నుంచి మూడు రోజుల పాటు ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల వారీగా సన్నాహక సమావేశాలను నిర్వహిస్తుంది. రేపు ఆదిలాబాద్ , 7న నిజామాబాద్, 8న కరీంనగర్ లో ఈ సమావేశాలు జరుగుతాయి.

(DESK)

**హైడ్రా**

చెరువుల పరిరక్షణ, పునరుద్దరణతోపాటు ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా రేపటి నుంచి ప్రతి సోమవారం ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరిస్తుంది.. ప్రభుత్వ సెలవులు మినహాయించి ప్రతి సోమవారం బుద్ధభవన్ లోని తమ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

(DESK)

డిండి ఎత్తిపోతల

డిండి ఎత్తిపోతల పథకానికి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకోవడానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందుకు 1,800 కోట్ల రూపాయల వ్యయం కానుంది. వనపర్తి జిల్లాలోని ఏదుల వద్ద ఉన్న వీరాంజనేయ రిజర్వాయర్ వెనకభాగంలో హెడ్ రెగ్యులేటర్ నిర్మిస్తారు. ఇందులో భాగంగా అప్రోచ్ ఛానల్; తర్వాత 2.525 కిలోమీటర్ల ఓపెన్ కెనాల్, 16 కిలోమీటర్ల సొరంగ మార్గం, మళ్లీ 3.25 కిలోమీటర్ల ఓపెన్ కెనాల్ తవ్వాల్సి ఉంటుంది.

(DESK)

**కె టి ఆర్**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో చేసిందేమీ లేదని, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు తారక రామారావు అన్నారు

(PTC-RS)